క్లుప్తంగా

ప్రభుత్వ ఖాజీగా రహమాన్



సత్తెనపల్లి: నియోజకవర్గ ప్రభుత్వ ఖాజీగా సత్తెనపల్లి మండలం కొమెరపూడి గ్రామానికి చెందిన షేక్ అబ్దుల్ రహమాన్‌ను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి ఏఎండీ ఇంతియాజ్ జీవో జారీ చేశారు. తనను నియోజకవర్గ ప్రభుత్వ ఖాజీగా నియమించడం పట్ల రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబుకు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ నాగుర్‌మీరాన్‌కు, పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ మౌలాలికి, సత్తెనపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు షేక్ యలవర్తిపాటి జైబున్నీసాకు, ప్రజా ప్రతినిధులకు ఆయన గురువారం కృతజ్ఞతలు తెలిపారు.

ఓటర్ల నమోదు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

బెల్లంకొండ: 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ క్షమారాణి తెలిపారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో గురువారం ఆమె మాట్లాడుతూ నూతన ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు డిసెంబర్ 2, 3 తేదీలలో మండలంలోని అన్ని గ్రామాలలో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాలలో పోలింగ్ బూత్‌ల వద్ద బీఎల్‌వోలు ప్రత్యేక క్యాంప్‌లలో పాల్గొంటారని తెలిపారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేందుకు దరఖాస్తులు అందించాలని కోరారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధురాలు మృతి

పెదకూరపాడు: ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధురాలు మృతి చెందిన ఘటన మండలంలోని హుస్సేన్‌నగరం ఆర్సీయం చర్చి వద్ద గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన సాతులూరి పుల్లమ్మ (80) ఎస్సీకాలనీలోని ఆర్సీయం చర్చి వద్ద నుంచి ఇంటికి వెళ్లే క్రమంలో రోడ్డు దాటుతుండగా ఏపీ03జెడ్ 0016 నెంబరు ఆర్టీసీ బస్సు పుల్లమ్మను వెనుక నుంచి ఢీకొనడంతో పుల్లమ్మ బస్సు వెనుక చక్రాల కింద పడి తల పగిలి అక్కడికక్కడే మృతి చెందారు. మృతురాలి భర్త 40 సంవత్సరాల క్రితమే మృతి చెందగా, సంతానం లేకపోవడంతో ప్రభుత్వం ఇచ్చే పింఛన్ నగదుతోనే జీవనం సాగిస్తున్నారు. పెదకూరపాడు ఎస్‌ఐ వెంకట్రావు విచారిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



రాజుపాలెం: అతి వేగంతో లారీ స్కూటర్‌ను వెనుక నుంచి ఢీకొనడంతో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని రెడ్డిగూడెం పెట్రోల్‌బంక్ సమీపంలో మాచర్ల–గుంటూరు రహదారిపై గురువారం చోటు చేసుకుంది. గుంటూరు కొండ వెంకటప్పయ్య కాలనీకి చెందిన షేక్ పెద్ద నాగూర్ హుస్సేన్(36), గుజ్జనగుండ్లకు చెందిన పఠాన్ నజీర్, షేక్ మస్తాన్‌సైదాలు ఇళ్లల్లో మార్బుల్ పరుస్తుంటారు. అదే క్రమంలో గురజాలలో మార్బుల్ పరిచే పని ముగించుకుని గురువారం స్కూటర్‌పై ముగ్గురు గుంటూరు బయలుదేరారు. మార్గంమధ్యలో అతివేగంగా వస్తున్న లారీ స్కూటర్‌ను వెనుక ఢీకొనడంతో వెనుక కూర్చొన్న నాగూర్‌హుస్సేన్ లారీ చక్రాల కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మిగిలిన ఇద్దరు అవతలవైపు పడడంతో స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఏఎస్‌ఐ కిరణ్‌కుమార్ ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

మాదిగల సామాజిక న్యాయ మహాసభను జయప్రదం చేయండి

అచ్చంపేట: ఇన్ఫాం ఇంటర్నేషనల్ ఫోరం ఫర్ మాదిగాస్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 7న విజయవాడలోని అనుమోలు గార్డెన్స్‌లో జరిగే మాదిగల సామాజిక న్యాయ మహాసభను జయప్రదయం చేయాలని కోరుతూ గురువారం అచ్చంపేటలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చిల్కా చంద్రయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పెద్దింటి ఫ్రాన్సిస్, చిలకా సింగయ్య, చిలకా చిన్నబాబు, చిలకా లక్ష్మయ్య, ఇడుపుల కోటయ్య పాల్గొన్నారు.

లబ్ధిదారులఇళ్ల వద్దే సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

అమరావతి: మండల పరిధిలోని మునగోడు గ్రామానికి చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గురువారం నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దే ఎమ్మెల్యే శంకరరావు అందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.2 లక్షల విలువైన చెక్కులను స్వయంగా షేక్ మస్తాన్‌వలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు అందజేశారు. అదే గ్రామానికి చెందిన బంకా బాబుకు కూడా రూ.2 లక్షల చెక్కును అందజేశారు. గ్రామంలో అనారోగ్యంతో చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు కాసు శ్రీనివాసరెడ్డి, కాసు శివనాగిరెడ్డిలను ఆయన పరామర్శించారు. క్రోసూరు మార్కెట్ యార్డు చైర్మన్ సాంబిరెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు హనుమంతరావు, మునగోడు పీఏసీఎస్ అధ్యక్షుడు సింగంపుల్లారెడ్డి సర్పంచ్ బంకా విష్ణు, వైఎస్సార్‌సీపీ నాయకులు సైదారెడ్డి, నర్సిరెడ్డి, సలావుద్దీన్, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.


ప్రజల వద్దకే పాలన

- అట్టహాసంగా వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం
- బుస్సాపురంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం

క్రోసూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసి ప్రజల వద్దకు పాలన తీసుకొచ్చి సులభతరం చేశారని మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ వెలది అప్పారావు అన్నారు. గురువారం క్రోసూరు సచివాలయం–2లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ పి.కోటయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు షేక్ జమీలాగఫూర్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. వెలది అప్పారావు మాట్లాడుతూ గతంలో ప్రతి చిన్న పనికి ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి పలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తరువాత పాలనను సులభతరం చేసి ప్రజలకు అన్నిరకాల సేవలు అందించటం జరుగుతుందని అన్నారు. దీంతో ప్రజల కష్టాలు తొలగి, అవినీతి లేని పాలనతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యే శంకరరావును మరొకసారి ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. పల్లెనిద్ర చేపట్టారు. సచివాలయం–2 పరిధిలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల వివరాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో అబ్దుల్‌రహీం, అప్పిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కోటిరెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షుడు ఖాదర్, శ్రీనివాసరెడ్డి, పార్టీ నాయకులు, వలంటీర్లు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ లబ్ధి

తొండపి(ముప్పాళ్ళ): అర్హతే ప్రామాణికంగా నేరుగా సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మాజీ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని తొండపి గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం గురువారం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి, అవినీతికి తావు లేకుండా ప్రభుత్వ పథకాలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో సంక్షేమ సాయం అందని కుటుంబం లేదన్నారు. నిరంతరం పేదల గురించి ఆలోచించే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి అవసరమన్నారు. ముందుగా గ్రామ సచివాలయంలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించి వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. అనంతరం గ్రామంలోనే బస చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బోరుపోతు సుశీలమ్మ, ఎంపీటీసీ బందెల హుస్సేన్‌బీ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నక్కా శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు అచ్చయ్య, రామలింగారెడ్డి, మండల సచివాలయ జేసీఎస్ కన్వీనర్ వెంకటేశ్వరరెడ్డి, గోపాలరావు, కాటయ్య, సచివాలయ కన్వీనర్ జానీబాషా, సైదా, పాపారావు, లక్ష్మీ, ప్రభాకర్, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ రమేష్ పాల్గొన్నారు.



తొండపిలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి

నరుకుళ్ళపాడులో పల్లెకుపోదాం

అమరావతి: ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్న వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నరుకుళ్ళపాడు సచివాలయంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ మేకల హనుమంతరావు ప్రారంభించి సచివాలయంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఆయన మాట్లాడుతూ నరుకుళ్ళపాడు సచివాలయం పరిధిలోని నరుకుళ్ళపాడు, ఎనికపాడు గ్రామాలలో రూ.17.90 కోట్లు సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేశారన్నారు. ఈవోపీఆర్డీ గంగాధర్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు, మండల జేసీఎస్ అధ్యక్షుడు నాయుడు రాంబాబు, వైఎస్సార్‌సీపీ నాయకురాలు పాటిబండ్ల అమృతవేణి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

మంచి చేసిన వాళ్లకు అండగా ఉండాలి

పెదకూరపాడు: ప్రతి ఇంటికి మంచి చేసిన వాళ్లకు అండగా ఉండాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ షేక్ మస్తాన్ షరీఫ్ అన్నారు. మండలంలోని బుస్సాపురం గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సచివాలయం పరిధిలో అందించిన సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన బోర్డును, వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. షరీఫ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి ఇంటికి సంక్షేమం, అభివృద్ధి అందించిన వైఎస్సార్‌సీపీకి అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు జయమ్మ, పార్టీ నేతలు పాల్గొన్నారు.

భవిష్యత్ తరాల బాగు కోసం జగన్ మళ్లీ సీఎం కావాలి

అచ్చంపేట: మన భవిష్యత్ తరాలు బాగుండాలంటే రాష్ట్రానికి మళ్లీ సీఎంగా జగనే రావాలని కొండూరు గ్రామ సర్పంచ్ కుందురు శ్రీదేవమ్మ తెలిపారు. రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ముందుగా అభివృద్ధి, సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అభివృద్ధి, సంక్షేమ లబ్ధిని పంచాయతీ విస్తరణాధికారి వీర్రాజు గ్రామస్తులకు వివరించారు. గ్రామంలో ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనే సీఎంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు మాధవి, పార్టీ కన్వీనర్ చొప్పరపు రామయ్య, పార్టీ నాయకులు రామాంజనేయులు, రంగా, రమేష్, వెంకటేశ్వరరాజు, వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ వెంకాయమ్మ, పంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

కందులవారిపాలెంలో ఇంటింటి పర్యటన

సత్తెనపల్లి: మండలంలోని కందులవారిపాలెం గ్రామంలో వ్యవసాయ సలహా మండలి రాష్ట్ర కమిటీ సభ్యుడు కళ్ళం విజయభాస్కర్ రెడ్డితో పాటు పార్టీ నాయకులు గురువారం ఇంటింటికి పర్యటించారు. జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఆదేశాల మేరకు బుధవారం రాత్రి 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా కందులవారిపాలెంలో బస చేసిన నాయకులు గురువారం ఉదయం ఇంటింటికి పర్యటించి మా నమ్మకం నువ్వే జగన్ కరపత్రాలు ఇంటింటికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఈపూరి బ్రహ్మారెడ్డి, బూతుకూరి చిన్న వెంకటరెడ్డి, చిలుకా జైపాల్, ఆకుల శివయ్య ఉన్నారు.

వైఎస్సార్‌సీపీకి పెరుగుతున్న ఆదరణ..

నకరికల్లు: గ్రామగ్రామాన రోజురోజుకు వైఎస్సార్‌సీపీకి ప్రజాదరణ పెరుగుతుందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ నాయకులు పక్కాల సూరిబాబు అన్నారు. మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో నకరికల్లు సచివాలయం–1 పరిధిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ, అభివృద్ధి పథకాల బోర్డును ఆవిష్కరించారు. స్థానిక పాతూరులోని ముస్లింబజారులో పార్టీజెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోని అర్హులకు సైతం అభివృద్ధి, సంక్షేమం అందాయని లబ్ధిదారులే చెప్పడం గొప్ప విషయమని అన్నారు. పెరుగుతున్న జనాదరణ భవిష్యత్తులో పార్టీకి తిరుగులేని మెజారిటీని తెచ్చిపెడుతుందని అన్నారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ దూదేకుల హుస్సేన్‌బి బాషా, పీఎంసీ చైర్మన్ ముప్పాళ్ల మస్తాన్‌వలి, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, సలీల్, ఆదినారాయణ, పుల్లయ్య పాల్గొన్నారు.



క్రోసూరులో డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరించిన ఎంపీపీ కోటయ్య, జెడ్పీటీసీ జమీలాగఫూర్



నకరికల్లులో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న పక్కాల సూరిబాబు, మండల కన్వీనర్ భవనం



నరుకుళ్ళపాడులో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి బ్రోచర్‌లను పంపిణీ చేస్తున్న దృశ్యం



బుస్సాపురం గ్రామంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న షేక్ మస్తాన్ షరీఫ్



కందులవారిపాలెంలో మా నమ్మకం నువ్వే జగన్ బ్రోచర్లను అందిస్తున్న విజయభాస్కరరెడ్డి, నాయకులు



గ్రామంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న పంచాయతీ విస్తరణాధికారి వీర్రాజు

భావితరాల భవిష్యత్తు కోసం జగనే రావాలి

- వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ గీతాహాసంతి
- పట్టణంలోని 7వ సచివాలయంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం

సత్తెనపల్లి: భావితరాల భవిష్యత్తు కోసం ఆంధ్రప్రదేశ్‌కు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా మరోసారి రావాలని వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ గీతాహాసంతి అన్నారు. రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఆదేశాల మేరకు పట్టణంలోని 7,8 వార్డులకు 7వ సచివాలయంలో గురువారం నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఎన్నడూ లేని విధంగా వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు అన్ని విధాల న్యాయం జరిగిందన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజలకు మేలు జరుగుతుంటే ప్రతిపక్ష నాయకులు తట్టుకోలేకపోతున్నారని మండిపడ్డారు. 2024 ఎన్నికల్లో మరోసారి జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మి మాట్లాడారు. ముందుగా 7వ సచివాలయం పరిధిలో నాలుగున్నర ఏళ్లలో రూ.16,38,81,786 జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాల బోర్డును ఆవిష్కరించి, వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. అక్కడే బస చేసేందుకు ఉపక్రమించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఎస్.సాంబశివరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ మౌలాలి, 7వ వార్డు పార్టీ ఇన్‌చార్జ్ దేవరశెట్టి రవికుమార్, 8వ వార్డు కౌన్సిలర్ గుజ్జర్లపూడి ప్రమీల, జేసీఎస్ పట్టణ ఇన్‌చార్జ్ కొణతం స్వాతి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, తదితరులున్నారు.

క్రీడాభివృద్ధికి ప్రభుత్వం కృషి

సత్తెనపల్లి: క్రీడాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని సత్తెనపల్లి ఎంపీడీవో జీవీ సత్యనారాయణ అన్నారు. పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద 'ఆడుదాం ఆంధ్ర' కు సంబంధించి క్రీడా పరికరాల కిట్లను పంచాయతీ సెక్రటరీలకు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర పోటీల్లో 15 నుంచి 35 సంవత్సరాలలోపు వారు పాల్గొనవచ్చన్నారు. అన్ని గ్రామాల్లో క్రీడా పోటీలకు సంబంధించి కమిటీలు ఏర్పాటు చేస్తారన్నారు. ఎంఈవో–1 శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. ఎంఈవో–2 రాఘవేంద్రరావు మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర క్రీడా మహోత్సవంలో భాగంగా గ్రామ సచివాలయాలకు మంజూరైన క్రీడా సామగ్రిని సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. మండల చీఫ్ కోచ్ శ్రీరామ్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని గ్రామ సచివాలయాల పరిధిలో డిసెంబర్ 15 నుంచి 20 వరకు పోటీలు జరగనున్నాయన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ దయాసాగర్, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సెక్రటరీలు, పీఈటీలు, తదితరులు పాల్గొన్నారు.

మునగోడు టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరిక

అమరావతి: మండల పరిధిలోని మునగోడు ఎస్సీ కాలనీకి చెందిన టీడీపీ కార్యకర్తలు పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. గురువారం మునగోడు ఎస్సీ కాలనీలో టీడీపీ కార్యకర్తలు బంకా ప్రవీణ్, పరిశుద్ధం, బాబు, సుశీల, కిషోర్, కృపారాణి, నేలపాటి చినకోటేశ్వరరావు, బంకా కోటయ్య, కొమ్మవరపు శ్రీకాంత్, బంకా లూథర్, బంకా రామకోటి, నేలపాటి చిన్నోడులతో కలిసి మొత్తం 13 కుటుంబాలవారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు సర్పంచ్ బంకా విష్ణు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

యువత ఓటు విలువ తెలుసుకోవాలి

అర్హత ఉన్న యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకునేందుకు ముందుకు రావాలని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని ధరణికోట ఆర్‌వీవీఎస్ కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవలసిన ఆవశ్యకత ఉందన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో 2024 జనవరి 1 నాటికి ఓటు హక్కులేని 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటురుగా నమోదు చేసుకోవాలన్నారు. యువత నైతిక విలువలతో కూడిన ఓటింగ్ వైపు దృష్టి సారించేలా అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఓటు నమోదు కార్యక్రమం డిసెంబర్ 9 వరకు సాగుతుందన్నారు. మరిన్ని వివరాలకు టోల్ ఫ్రీ నంబర్ 1950లో సంప్రదించాలన్నారు.



మునగోడు టీడీపీ కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న నంబూరు

సత్తెమ్మతల్లి ఆలయాన్ని అభివృద్ధి చేస్తా

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



సత్తెమ్మతల్లి దేవస్థాన నూతన కమిటి కార్యవర్గ సభ్యులతో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు.

అచ్చంపేట: సత్తెమ్మతల్లి ఆలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని, గతంలో ఆలయ పరిస్థితి ఏ విధంగా ఉండేదో, ప్రస్తుతం ఎలా ఉందో ప్రజలంతా ఆలోచించాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. మండలంలోని మాదిపాడు పంచాయతీ పరిధిలో సత్తెమ్మతల్లి దేవస్థాన నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో గురువారం ఆయన పాల్గొని ప్రసంగించారు. మాదిపాడు గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అమ్మవారి దేవాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆలయం వద్ద నూతన కార్యవర్గం చేత దేవదాయ కార్యనిర్వహణాధికారి కోటిరెడ్డి ఎమ్మెల్యే సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు. దేవస్థాన కమిటీ చైర్మన్‌గా కొరివి వెంకటనరేష్, సభ్యులుగా భూక్యా సీతాభాయి, కంబాల నరసమ్మ, మూడావతు బద్రియానాయక్, మునగాల వెంకటనరసమ్మ, పాతూరి హనుమయ్య, నంబూరి మహేష్, కంబాల నరసమ్మ, వల్లవరపు నాగమణి, తుమాటి వెంకటరమణతో పాటు ఎక్స్ అఫిషియో సభ్యులుగా కొరివి పెద్ద సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలోనే మాదిపాడు మెయిన్ రోడ్డు నుంచి అటవీశాఖ అనుమతులతో అమ్మవారి దేవాలయానికి రోడ్డు వేయించినట్లు చెప్పారు. ఆలయం వద్ద బోర్లు, షెడ్లు వేయించామన్నారు. గిరిజన తండాల నుంచి కూడా అమ్మవారి దేవాలయానికి త్వరలో రోడ్లు వేయిస్తానని హామీ ఇచ్చారు. నూతన కమిటీ సభ్యులంతా నిస్వార్థంగా ఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. రానున్న రోజులలో ఈ ప్రాంతాన్ని మంచి పర్యాటక కేంద్రంగా చేస్తానన్నారు. క్రోసూరు మార్కెట్‌యార్డు కమిటీ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, మాజీ చైర్మన్ సీహెచ్‌ఎస్సార్కే సాయిరెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, శివ, ఎంపీపీ భూక్యా రజనీకృష్ణానాయక్, సర్పంచ్ మాదా వెంకట్రావు, ఎంపీటీసీ రమేష్ నాయక్, అచ్చంపేట సర్పంచ్ కంబాల వీరబాబు, వైస్ ఎంపీపీ గంగసాని బాబు, మాదిపాడు పార్టీ నాయకులు సత్యనారాయణ, శ్రీనివాసరావు, ఆర్ఎంపీ వైద్యులు కరిముల్లా పాల్గొన్నారు.

సహకరించండి..మోడల్ గ్రామంగా తీర్చి దిద్దుతా..

మీరంతా సహకరిస్తే మీ గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా చేసి, ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. మండలంలోని చామర్రులో రూ.20.80లక్షల ఎన్ఈజీఎస్ నిధులతో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాన్ని, రూ.15లక్షల సీఎండీఎఫ్ నిధులతో నిర్మించిన సిమెంట్ రోడ్డును గురువారం ఆయన ప్రారంభించారు. గ్రామస్తులు ఆయనకు బైక్ ర్యాలీతో స్వాగతం పలిగారు. మహిళలు హారతులతో ఆహ్వానించారు. ఈ సందర్భంగా సభకు చామర్రు రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ చైర్మన్ ఉప్పల శ్రీనివాసమూర్తి అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మళ్లీ మనందరి ప్రభుత్వం వస్తే అచ్చంపేట పంచాయతీలో కలసి ఉన్న మీ గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పరచి, మరిన్ని నిధులు కేటాయించి ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని చెప్పారు. మీ అందరికి మంచి జరిగిందనుకుంటేనే మరొక్కసారి అవకాశమివ్వాలని కోరారు. జగన్ మళ్లీ సీఎం అయితేనే సంక్షేమ పథకాలన్నీ కొనసాగుతాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఉప్పల శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ ఈస్థాయిలో గ్రామంలో అభివృద్ధి జరగలేదన్నారు. మంచి వైద్యశాల, సిమెంట్ రోడ్లు, పాఠశాల ఆధునీకరణ, అర్హులందరికి సంక్షేమ పథకాలు, ఇంతకన్నా మన గ్రామానికి ఏమి కావలి, ఇలాంటి ఎమ్మెల్యే మనకు దొరకడం అదృష్టంగా భావించాలని చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ సాంబిరెడ్డి, మాజీ చైర్మన్ సాయిరెడ్డి, వైస్ ఎంపీపీ బాబు, సర్పంచ్ వీరబాబు, ఎంపీటీసీ నాగరాజు, వైఎస్సార్ సీపీ గ్రామ నాయకులు పరంధామయ్య, కృష్ణబాబు, శివరావు, వైద్యాధికారి డాక్టర్ రాంబాబు, ఎంపీడీవో పి.శివసుబ్రమణ్యం, పీహెచ్‌సీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో కార్తీక కోటి దీపోత్సవం

అచ్చంపేట: స్థానిక సాయిబాబా దేవాలయంలో దేవస్థాన కమిటీ నిర్వహణలో కోటిదీపోత్సవ కార్యక్రమం గురువారం రాత్రి అత్యంత నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, వారి సతీమణి వసంతకుమారి ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. వారికి పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. భజన కార్యక్రమాలు జరిగాయి. వేదగాయత్రీ పండితోత్తములు మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు చేశారు. హరహర మహాదేవ శంభో శంకర నినాదాలతో దేవాలయ ప్రాంగణం పులకించింది. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆధ్యాత్మిక వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.



ఎమ్మెల్యే దంపతులను ఆశీర్వదిస్తున్న వేద పండితులు

గదులు ఖాళీ చేసే వరకు నిరసన


సత్తెనపల్లి: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ గదులు లీజుకు తీసుకున్న పయనీర్ ఆటోమొబైల్ షాపు యజమాని జవ్వాజి సాంబశివరావు ఖాళీ చేసేంతవరకు నిరసన కొనసాగిస్తామని పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డు రామారావు అన్నారు. పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ గదుల ఎదుట 16వ రోజు గురువారం పెన్షనర్లు నిరసన తెలియజేశారు. ఆటోమొబైల్ షాపును ఖాళీ చేయిస్తామని స్థానిక అధికారులు హామీ ఇచ్చారన్నారు. ఖాళీ చేసేంతవరకు ఈ నిరసన కొనసాగుతుందన్నారు.

విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ

పెదకూరపాడు: గురజాడ అప్పారావు వర్ధంతి సందర్భంగా మండలంలోని కన్నెగండ్ల గ్రామంలోని ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు మాగులూరి ఫౌండేషన్ నిర్వాహకులు గురువారం నోట్‌పుస్తకాలు, పెన్నులు, తదితరాలు అందించారు. గురజాడ అప్పారావు జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని నిర్వాహకులు మాగులూరి కృష్ణారావు, కుంచనపల్లి కిరణ్‌కుమార్‌లు అన్నారు. ఫౌండేషన్ సభ్యులు కొండవీటి ప్రసాద్, బండారుపల్లి సిద్ధయ్య, మోదుగుల చంద్రశేఖర్, వెంకట్రావు , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నందిగామ జెడ్పీ పాఠశాల ఉపాధ్యాయుడు మృతి

సత్తెనపల్లి: స్వామి వివేకానంద చైతన్య భారతి కోశాధికారి, సత్తెనపల్లి మండలం నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి (52) గురువారం మృతి చెందారు. పట్టణంలోని వాసవీనగర్‌లో నివసిస్తున్న ఆయన ఐదు రోజులుగా కడుపులో నొప్పితో బాధపడుతున్నాడు. సత్తెనపల్లి, నరసరావుపేటలో చికిత్స పొంది మెరుగైన వైద్యం కోసం విజయవాడకు తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.



గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నేడు పునీత ఫ్రాన్సిస్ శౌరివారి ఉత్సవాలు ప్రారంభం

బొల్లాపల్లి: మండలంలోని రెడ్డిపాలెంలో పునీత ఫ్రాన్సిస్ శౌరి వారి ఉత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభించనున్నట్లు విచారణ గురువులు రెవ ఫాదర్ తంబిరాజు, మనోజ్‌కుమార్ గురువారం తెలిపారు. మూడు రోజుల పాట ఉత్సవాలు కొనసాగుతాయని తెలిపారు.